**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 24 మార్చి 2025 పేజీలు : 5 వెల : 2.00




## శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానం



శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి కొండా సురేఖ, దేవస్థానం అర్చకులు ఆహ్వానించారు.సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును మంత్రి కొండా సురేఖ ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన భూసేకరణ సహా ఇతర వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ, నిధులకు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని ఈ సందర్భంగా అధికారుల్ని ఆదేశించారు.

## కరీంనగర్ పై కేటీఆర్ కు మాట్లాడే అర్హత లేదు




తెలంగాణ ఉద్యమానికి ఊపిరిగా నిలిచిన కరీంనగర్ కు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని, కరీంనగర్ అభివృద్ధిపై కేటీఆర్ కు మాట్లాడే అర్హత లేదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ఆదివారం తిమ్మాపూర్ లోని ఆర్టీఏ కార్యాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రిని విలేకరులు అడిగిన ప్రశ్నలకు పై విధంగా బదులిచ్చారు. మొత్తం మెడికల్ కాలేజీలు సిద్దిపేట, జగిత్యాల, గోదావరి ఖనికి ఇచ్చి కరీంనగర్ కు ఎందుకు ఇవ్వలేదన్నారు. కరీంనగర్ కి సంబంధించి అప్పర్ మానేరు పూర్తి కాకుండానే రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ ఎందుకు పూర్తయ్యాయని అన్నారు. ఇక్కడి ప్రజలు రాజకీయ పునర్జన్మ ఇస్తే కరీంనగర్, రామగుండం రోడ్డును ఎందుకు 8 లైన్లుగా మార్చలేదని ప్రశ్నించారు. శాతవాహన యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కాలేజీ పెట్టాలని ఆనాడే మేం తీర్మానం చేసినా మీ హయాంలో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు.కరీంనగర్ ను లండన్, న్యూయార్క్ లాగా చేస్తామని ఎందుకు చేయలేదన్నారు. పోలీసులు వేధిస్తున్నారని అంటున్నారని, గతంలో భూ ఆక్రమణ కేసులో ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. భూములను అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో ఎవరున్నా చర్యలు తీసుకోవాలని తమ ప్రభుత్వం కోరిందని గుర్తు చేశారు. భూ ఆక్రమణ దారులకు మీరు మద్దతు ఇస్తున్నారా అని ప్రశ్నించారు. రాజకీయంగా పార్టీ పుట్టింది కరీంనగర్ లోనే అయినప్పటికీ మీరు జిల్లాకు ప్రత్యేకించి చేసింది ఏమిటి అన్నారు. రాష్ట్ర ఆర్థిక సంక్షోభానికి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని విమర్శించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పకుండా విజయోత్సవాలు చేస్తారా అని ప్రశ్నించారు.

## వేములవాడలో డ్రంకెన్ డ్రైవ్‌లో 41 మందికి జైలు శిక్ష




డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 91మందికి వేములవాడ జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జ్యోతిర్మయి జైలు శిక్ష, జరిమానా విధించినట్లు వేములవాడ టౌన్? సీఐ వీరప్రసాద్ తెలిపారు. 14 రోజులుగా జరిపిన వాహనాల తనిఖీల్లో మందు తాగి పట్టుబడిన వారిని శనివారం కోర్టులో ప్రవేశపెట్టామని, వీరిలో ఇద్దరికి 7 రోజులు జైలు శిక్ష, ఏడుగురికి 3 రోజులు జైలు శిక్ష, ఐదుగురికి 5 రోజులు జైలు శిక్ష, 27 మందికి 2 రోజుల జైలు శిక్ష, 50 మందికి జరిమానా విధించారని సీఐ తెలిపారు.

## హనుమకొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం




హనుమకొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం కారణంగా హనుమకొండ–కరీంనగర్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. హసన్ పర్తి పెద్ద చెరువు మూల క్రాసింగ్ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో టూవీలర్?ను టిప్పర్ లారీ ఢీ కొట్టింది. తీవ్ర గాయాలతో దుర్గం పవన్, పొతు మహేష్ అనే ఇద్దరు వ్యక్తులు స్పాట్?లోనే ప్రాణాలు కోల్పోయారు. హసన్? పర్తి నుంచి సీతంపేటకు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది.హసన్? పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు దడ పుట్టిస్తున్నాయి. సెల్ఫ్?మిస్టేక్స్?తో పాటు ఇతర కారణాల వల్ల యాక్సిడెంట్లు జరుగుతుండగా ఏటా వందల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. నేషనల్? హైవే–563లోని వరంగల్– కరీంనగర్? మార్గంలో ఇటీవల వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి.హసన్ పర్తి నుంచి ఎల్కతుర్తి వరకు గతంలో కూడా పెద్ద ఎత్తున ప్రమాదాలు జరగగా అప్పటి అధికారులు ప్రమాదకరంగా ఉన్న తొమ్మిది మూలమలుపులను గుర్తించారు. ఆయా చోట్ల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. కాలక్రమేణా బోర్డులు తొలగిపోగా.. ఆ తరువాత ఆఫీసర్లు పట్టించుకోకపోవడంతో ఈ మార్గంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

## తెలంగాణను కాపాడుకోవాలంటే మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలె




కరీంనగర్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొన్న సెంటిమెంటు పూసి మాయ జేసింద్రు తప్పితే.. తెలంగాణల వాళ్ల ఆటలు ఎన్నడూ సాగలే అన్నారు.'బండి సంజయ్‌ని తెలంగాణకు ఏం జేసింద్రని అడిగితే ఏం జెప్తడు. ఏం జెప్పడు. ఎందుకంటే ఆయనకు ఏ తెల్వదు. ఆయనకు ఒక్కటే తెలుసు. ఏందది మసీదు కూలగొడ్దాం. అండ్ల శవం దొరికితే మీది, శివం దొరికితే మాది అంటడు. అదొక్కటే తెలుసాయనకు. లేదంటే అన్నా ఇయ్యాలేం వారమే, రేపేం వారేమే, ఎల్లుండే వారమే అని అడుగుతడు. అంతే తప్ప వాళ్లు ఓ బడి తెచ్చింది లేదు, ఓ గుడి కట్టింది లేదు' అని కేటీఆర్ విమర్శించారు.'ఒక ఓటు ద్వారా తప్పుడు పాలకులను ఎన్నుకున్నందుకు ఐదేళ్ల శిక్ష పడింది. ఇగనైనా మనం మేలుకోవాలి. మంచి పాలకులను ఎన్నుకోవాలె. బీఆర్ఎస్‌ను ఓడగొట్టడానికి కాంగ్రెస్ పార్టీ అసూయ, ద్వేషం, ఆశ అనే మూడు ప్రయోగాలు చేసింది. స్థానిక నాయకత్వం మీద అసూయ నింపింద్రు. కేసీఆర్ మీద ద్వేషం పెంచింద్రు. ఓటర్లకు తులం బంగారం, రూ.15 వేల రైతుబంధు, పెన్షన్‌ల రెట్టింపు అని ఆశ పెట్టింద్రు. వాళ్ల ప్రయోగాలు ప్రజలపై పనిచేయడంలో ప్రజల తప్పు లేదు. మన తప్పే ఉంది. కేసీఆర్ ప్రజలకు చెప్పమన్నది మనం సరిగ్గా చెప్పుకోలేకపోయినం.' అని అన్నారు.'కేసీఆర్ హయాంలో దినదినాభివృద్ధి చెందిన తెలంగాణ ఇవాళ కాంగ్రెస్ పాలనలో ఆగమైతున్నది. తెలంగాణను కాపాడుకోవాలంటే మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలె. ఏప్రిల్ 27 తర్వాత కొత్తగా మెంబర్‌షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించుకుందాం. కమిటీలను నిర్మించుకుందాం. కమిటీల్లో ప్రజల మధ్య ఉండే నాయకులకు చోటు కల్పిద్దాం. ప్రజలకు కాంగ్రెస్, బీజేపీ ఎట్ల అన్యాయం చేసినయో వివరించేలా మన నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలె. అందుకోసం అన్ని జిల్లా కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలు పెట్టుకుందాం. ఒకవేళ రేవంత్‌రెడ్డికి బుద్ధొచ్చి స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తం. ఈ సారి కరీంనగర్‌లోని 13 స్థానాల్లో గులాబీ జెండా ఎగిరేలా పనిచేద్దాం. పార్టీకి టికెట్ ఇచ్చిన అభ్యర్థి వెంటే క్యాడర్ నడువాలి. వ్యక్తిగత కక్షలకుపోతే అవతలి అభ్యర్థికి లబ్ధి జరుగుతది. 2028లో కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేద్దామని శపథం చేద్దాం.' అని కేటీఆర్ పిలుపునిచ్చారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## మిషన్ భగీరథ తో ఇంటింటికీ మంచినీరు




తాగునీటి కోసం వెతకాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని కలెక్టర్ పమేలా సత్పతి ఆవేదన వ్యక్తం చేశారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని మిషన్ భగీరథ కార్యాలయంలో మిషన్ భగీరథ, యూనిసెఫ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రపంచ నీటి దినోత్సవం కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షం నీటి చుక్కను ఒడిసి పట్టి, నీటి వృథాను అరికట్టాలన్నారు.నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా మరిన్ని చెక్ డ్యాంలు, ఇంకుడుగుంతల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేస్తున్నామన్నారు. అనంతరం నీటి పొదుపుపై ప్రతిజ్ఞ చేశారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఎస్ఈ కే రాములు, ఈఈ అంజన్ రావు, రామ్ కుమార్ పాల్గొన్నారు.

# మతోన్మాద వ్యతిరేక పోరాటమే భగత్ సింగ్ కు నివాళి

**–రాంచందర్ సీపీఎం కార్యదర్శి...**



**జహీరాబాద్, మార్చి 23 (మన వార్తా):** మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే భగత్ సింగ్ కు ఘనమైన నివాళి అని సీపీఎం జహీరాబాద్ ఏరియా కార్యదర్శి బి రాంచందర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం సీపీఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94 వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లడుతూ జాతీయోద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని, భగత్ సింగ్ స్ఫూర్తితో కార్మికులు, ప్రజలు పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర సమరయోధుల్లోనూ, విప్లవ సోషలిస్టులోనూ అగ్రశ్రేణికి చెందిన వారిలో భగత్ సింగ్ ఒకరని, భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని అన్నారు. కులం, మతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ విడగొట్టి పాలిస్తున్న మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకించాలని అన్నారు. భగత్ సింగ్ ఆశయాలను జాతీయ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేందుకు, ఆయన పోరాట స్ఫూర్తితో భవిష్యత్తులో ప్రజలతో కలిసి ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ మహిపాల్, సలీమొద్దీన్, రాజేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ

**–భార్య మృతి భర్త పరిస్థితి విషయం...**



**గజ్వేల్ మార్చి 23, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామ శివారులోని ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది భార్య భర్తలు ప్రయాణిస్తున్న ద్వీచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో భార్య అక్కడికక్కడే మృతిచెందగా భర్తకు త్రీవ గాయాలయ్యాయి వివరాలకు వెళ్తే సిద్దిపేట వైపు నుంచి వస్తున్న లారీ గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ బ్రాహ్మణ బంజేరుపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు సుతారి కిష్టయ్య. సుతారి సత్తవ్వ ప్రయాణిస్తున్న ద్వీచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది అనంతరం వారిపై నుంచి లారీ వెళ్లిపోవడంతో సుతారి సత్తవ్వ అక్కడికక్కడే మృతి చెందింది భర్త సితారి కిష్టయ్యకు కాళ్లు చేతులు విరిగి త్రివ గాయాలయ్యాయి సుతారి కిష్టయ్య ను గజ్వేల్ 108, సిబ్బంది ఈఎంటి రాజు పైలెట్ శ్రీకాంత్ చేరుకొని క్షతగ్రతుడినిను గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది ,పరిస్థితి విషయంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం స్థానికులు క్షతగాత్రును 108 వాహనంలో గాంధీ ఆస్పత్రికి తరలించారు విషయం తెలుసుకున్న గజ్వేల్ సీఐ సైదా ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మృతురాలికి పెళ్లయిన కూతురు ఇద్దరు కుమారులు ఉన్నారు ఘటన స్థలంలో తల్లి మృతి చెందడంతో కుమారుడు విలపించిన తీరు అందరిని కంటతడి పెట్టించింది ఈ ఘటనతో బ్రాహ్మణ బంజేరుపల్లి గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి ఘటన సంబంధించి గజ్వేల్ సిఐ బి సైదా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రశ్నించే గొంతులపై నిర్బంధం..



**–బి.ఆర్.ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు బుర్ర సూర్య గౌడ్..**

**ఇల్లంతకుంట మార్చి 23 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడంతో బి.ఆర్.ఎస్ పార్టీ యువజన నాయకులతో పాటు "ఏఐఎస్ఎఫ్" నాయకులను శనివారం రోజున ముందస్తుగా అరెస్టు చేసి ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లో ఉంచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాతూ టిఆర్ఎస్ నాయకులపై ప్రభుత్వ నిర్బంధం కొనసాగుతున్నది. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న వారి గొంతులను నొక్కేస్తున్నది. ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదనీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇలాంటి అరెస్టుల వాళ్ళ ప్రతిపక్షాల గొంతు నొక్కడం తప్ప మరేమీ లేదని అన్నారు ప్రజల తరపున ప్రభుత్వాన్ని అడుగుతే అక్రమ అరెస్టులు చేయడం ఏంటి అని తీవ్రంగా ఖండించారు. అలాగే ఉస్మానియా యూనివర్సిటీలో జారీ చేసిన సర్కులర్ ను వెంటనే వెనక్కు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు ముందస్తు అరెస్టు అయినా వారిలో బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు ఎంద్ర చందన్,గుంటి మధు,ఏఐఎస్ఎఫ్ నాయకులు మంద అనిల్,బండారి చందు,ఆదిత్య ఉన్నారు.

# ఎంపీ రఘునందన్ రావును కలిసిన గజ్వేల్ బిజెపి నాయకులు



**గజ్వేల్ మార్చు 23(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లో వారి నివాసంలో గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పూల బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ రఘునందన్ రావు జన్మదినం సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మన్నెం శశిధర్ రెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, గజ్వేల్ పట్టణ సీనియర్ నాయకులు నాయిని సందీప్ కుమార్, మాద్దురి నరసింహా ముదిరాజ్, మంద వెంకట్, హరి కుమార్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కునూరుపల్లి మండల విద్యార్థులకు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలను అందజేసిన ఎంపీ రఘునందన్ రావు గారు



**గజ్వేల్ మార్చు 23(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారి జన్మదినం సందర్భంగా కుకునూరు పల్లి మండల స్థాయి "టాలెంట్ టెస్ట్" పరీక్షలు బిజెపి,యువసేన ఆధ్వర్యంలో నిర్వహించగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారు వారి నివాసంలో శాలువాతో సన్మానం మరియు సర్టిఫికెట్, మెమొంటోలను విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి కుకునూరుపల్లి మండల అధ్యక్షులు అనుమల సంపత్ రెడ్డి, గజ్వేల్ బిజెపి పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్, యువసేన అధ్యక్షులు సదానంద్ గౌడ్, కుకునూరుపల్లి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్, మండల బిజెపి కోశాధికారి మల్లిపెద్ది రమేష్, ప్రథమ బహుమతి విద్యార్థులు హరిప్రియ రెడ్డి, ఐశ్వర్య, లోకేష్, అవంతి, ప్రవళిక, పల్లవి, ద్వితీయ బహుమతి విద్యార్థులు క్రాంతి కుమార్, నిఖిల్, వర్ష, శరణ్య, సాయి మనస్విక, రాజేష్ చారి మరియు చిన్న రాజు గారి రాజయ్య, కాగిత బాలనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా విలేకరులకు ఇంటి స్థలాల మంజూరు చేయాలని ధర్నా చేస్తున్న విలేకరుల కు మద్దతు తెలిపిన

# బిఆర్ఎస్ పార్టీ రాష్ట నాయకులు వనమా రాఘవ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 23 (మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోపత్రికా విలేకరులు అడుగుతున్న ఇంటి స్థలాల కోరిక న్యాయమైనది. వనమా రాఘవ. గతంలో కొత్తగూడెం పట్టణంలో మాజీమంత్రి వనమా సహకారంతోనే విలేకరులకు ఇంటి స్థలాలు కేటాయించారు. వనమా రాఘవకొత్తగూడెంలో విలేకరుల సోదరులు చేస్తున్న ఉద్యమానికి బిఆర్ఎస్ పార్టీ నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుంది. వనమా రాఘవప్రభుత్వం వెంటనే విలేకరులకు కేటాయించిన ఇంటి స్థలాలను విలేకరులకు మంజూరు చేయాలి లేదంటే పత్రికా విలేకరులతో కలిసి కొత్తగూడెంలో ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపిన వనమా రాఘవభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం గంగ హుస్సేన్ బస్తీలో పత్రికా విలేకరుల సోదరులు ఇంటి స్థలాల కోసం చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలియజేసి, సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్ . ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ కౌన్సిలర్లు వేముల ప్రసాద్, అంబుల వేణు, రుక్మేందర్ బండారి, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, టీబీజీకేసు నాయకులు కూసాని వీరభద్రం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నవతన్, తొగర రాజశేఖర్, నాగబాబు, తెలుగు అశోక్, దూడల కిరణ్, తాంద్ర శీను, శివ, అరుణ్, కరాటే శీను, మంజుల, సురేందర్, పెయింటర్ రాజేష్, ఆవునురు చంద్రయ్య, వినోద్, సుందర్, జానీ,నిజం, అమరేందర్, బొమ్మిడి రమాకాంత్, భొంధుగుల శ్రీధర్, లచ్చిరాం, బొట్టు శీను మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం..



**ఇల్లంతకుంట మార్చి 23 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు శనివారం రోజున ప్రారంభించారు. సీసీ రోడ్డు నిర్మాణానికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రూ. 5 లక్షలు కేటాయించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని నారాయణ,గ్రామస్తులు గడ్డమీది నారాయణ,కుస రవి,బత్తిని మల్లయ్య,ఏనుగుల పర్శరాములు,కముటం లాస్మయ్య,చెర్ల మల్లయ్య,పుదారి మల్లయ్య,అంజయ్య,బత్తిని భూమయ్య,గడ్డమీది వీరేశం,బత్తిని స్వామి,మిన్ రెడ్డి,మంతెన ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జితేందర్ గౌడ్



**ఇల్లంతకుంట మార్చి 23 (మనవార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన కర్రావుల ఎల్లయ్య అనారోగ్యంతో గత కొద్దిరోజుల క్రితం మరణించగా శనివారం రోజున వారి కుటుంబ సభ్యులను గ్రామ మాజీ సర్పంచ్ గొడిశెల జితెందర్ గౌడ్ పరమార్శించి 25 కిలోల బియ్యం 5లీటర్ల నూనె ను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మీసరగండ్ల అనిల్ కుమార్,గన్నేరపు లచ్చయ్య,చిట్యాల సంజీత్,శెనిగరపు అనిల్,మెట్ల వేణు,పసుల రాజు పసుల బాబు,లింగంపెల్లి అనిల్,దర్శనపు అరవింద్,తదితరులు పాల్గొన్నారు.

# హజ్రత్ ఆలీ షాహిద్ ఇఫ్తార్ విందు..



**ఇల్లంతకుంట మార్చి 23 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు) :**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో హజ్రత్ అలీ షాహిద్ అయిన సందర్భంగా లబ్బైక్ యా రాసులల్లా యూత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం చెప్పట్టడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సోదరీమణులు మరియు యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి. సమీర్,ఎండి. ఆశ్వక్,ఎస్. కె ఇమ్రాన్ ఆలీ,ఎస్. కె అజ్మత్, ఎండి. సుమేర్,ఎండి. సల్లు,ఎండి. జమీర్,ఎండి. ఫైజాన్,ఎండి. సోహెల్,ఎండి. శహేబాజ్, ఎండి. సుమేర్,ఎండి. ఇమ్రాన్,ఎస్. కె ఓవైజ్,ఎస్. కె రయ్యాన్ పాల్గొనడం జరిగింది

# ముందస్తు ఉగాది ఉత్సవాలు..




**ఇల్లంతకుంట మార్చి 23 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరు గ్రామంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ముందస్తు ఉగాది పండగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తగా ఖండ వ్యవస్థ ప్రముఖ్ కాసుపాక కిషన్ మాట్లాడుతూ ఉగాది పండుగ యెక్క విశిష్టత గురించి తెలపరు. ప్రతి ఇంటిపైన కాషయధ్వజాన్ని ఎగరవేయడం ఉగాది రోజు ఇంటి ముందు కల్లాపి చల్లి ముగ్గులు వేయడం తోరణాలు కట్టి ఇంటిని శుభ్రం చేసుకోవడం నూతన వస్త్రాలు ధరించి దేవాలయాలను దర్శించుకోని. ప్రతి ఒక్కరికి ఉగాది నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకోవలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపమండల ప్రముఖ్ రాచకొండ రేవంత్ ముఖ్య శిక్షక్ సిద్ధం మహేందర్,ప్రార్థన ప్రముఖ్ ధోరి హర్షవర్ధన్,స్వయం సేవకులు,ప్రశాంత్ రాకేష్ రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**వేములవాడ మార్చి 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలోని గీతా విద్యాలయం 2007-2008 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి విద్యార్థులు పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ, సందడి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**వేములవాడ మార్చి 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
ఆదివారం రోజున వేములవాడ ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్రం ఫంక్షన్ హాల్ లో 50 సంవత్సరాల క్రితం స్థానిక జడ్పీహెచ్ఎస్ ఎస్ఎస్సి 1974 75 టెన్త్ బ్యాచ్ జెడ్పిహెచ్ఎస్ వేములవాడ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకొని ఈ రోజున స్వర్ణోత్సవ గోల్డెన్ జూబ్లీ (50) సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆనాటి విద్యార్థులు అలాగే ఆనాటి తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా తమ బాల్యమిత్రులతో సరదాగా గడిపారు. ముందుగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మానించుకొని కార్యక్రమం ప్రారంభించుకున్నారు. హాజరైన ప్రతి ఒక్కరూ తమ తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఆనాటి రోజులలో ఆడిన ఆడిన పాడిన పాటలు అలాగే ఉపాధ్యాయులతో తమ మధ్య ఏ విధమైన అనుబంధం ఉండేదో గుర్తు చేసుకున్నారు. ఈనాడు తమతమ జీవితంలో ఉన్నత ఉద్యోగాలు వ్యాపారాలు తదితర వృత్తులలో తమ ఎదుర్కొన్న అనుభవాలను పంచుకున్నారు. ఈరోజు తమ తమ హోదాలు అన్ని మరిచిపోయి మళ్ళీ తన బాల్య మిత్రులతో వెళ్లి ఆడిపాటలతో సేదతీరారు. ఈ కార్యక్రమానికి 50 మందికి పైగా మహిళా సహోదరులతో పాటు కొంతమంది ఉపాధ్యాయులు కూడా హాజరయ్యారు ఈ కార్యక్రమం నిర్వహణ బాధ్యత తీసుకొని విజయవంతంగా నిర్వహించిన బుస శ్రీనివాస్.. ప్రతాప్ రామకృష్ణ సిహెచ్ వేణుగోపాలరావు ఎన్ రాజేంద్రప్రసాద్ కే జగదీశ్వర్ ఆర్ శివప్రసాద్ జక్కయ్య రాజు తదితరులు విజయవంతంగా నిర్వహించారు.

# ఈ స్పార్క్ కుంపు పూ బెల్టుల ప్రధానోత్సవం

**-ఫస్ట్ డాన్ బెల్టులు కైవాసం చేనుకున్న విద్యార్థిని విద్యార్థులు...**




**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని గణేష్ క్రికెట్ అకాడమి గ్రౌండ్ ఆవరణలో ఆదివారం రోజు ఈ స్పార్క్ కుంపు ఫూ బెల్టుల పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బెల్టులు ప్రధాన చేయడం జరిగింది. ఈ బెల్ట్ ఎగ్జామినేషన్ కు ముఖ్య అతిథిగా వరంగల్ మెయిన్ బ్రాంచ్ నుండి చీఫ్ ఇన్స్పెక్టర్ అండ్ ఎగ్జామినర్ సయ్యద్ యాకూబ్ , సీనియర్ మాస్టర్ ఎగ్జామినర్ ఆర్ కోటేశ్వర్ గార్ల ఆధ్వర్యంలో బెల్టులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్టులు ఎగ్జామినేషన్ లో పాల్గొన్నవారు సిహెచ్ సింధు నాగేశ్వరి , సిహెచ్ పురుషోత్తం , డి. సిద్ధార్థ , ఇ. దేవేందర్ , ఏ. నవీన్ , కె. నర్సింగ్ రావు , ఏ. చందు బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డౌన్ ఆర్. రాజు , జి. బాల్ లింగం , ఏ. నరేష్ , భోగ వెంకటేష్ లు పాల్గొని వారి వారి ప్రతిభను కనబరచి ఈ బెల్ట్ లు కైవసం చేసుకోవడం జరిగింది. ఈ వారు మాట్లాడుతూ ఈ స్పార్క్ కుంపు ఫూ మాస్టర్ నేర్చుకోవడం వలన ఆత్మరక్షణ , ఆరోగ్యం , క్రమశిక్షణ అలవడుతుందని చీఫ్ ఇన్స్పెక్టర్ ఎగ్జామినర్ మాస్టర్ సయ్యద్ యాకుబ్ అన్నారు. అంతేకాకుండా ఈ కుంగ్ ఫు ద్వారా అమ్మాయిలు సెల్ఫ్ డిఫెన్స్ నేర్పించుటకు స్కూలు యాజమాన్యాలందరూ మరియు ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ఈ విద్యను నేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సీనియర్ మాస్టర్లు సయ్యద్ యాకూబ్ , ఆర్. కోటేశ్వర్ , ఎన్. రవి , టి. సతీష్ , ఎండి మోహిన్ మరియు విద్యార్థుల కుటుంబ సభ్యులు సిహెచ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**ఇల్లంతకుంట మార్చి 23 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు చేరుకొని తరగతి గదిలో కూర్చొని పరిసరాలు తిరుగుతూ అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని, ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. దాదాపు 16 సంవత్సరాల తరువాత అందరూ ఒకే చోట కలుసుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని, నాటి చదువు నేర్పిన గురువుల వల్లే నేడు వివిధ స్థాయిలో స్థిరడ్డామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పితృ దోషంతో ఇబ్బంది పడుతున్నారా..!

## పాల్గుణ అమావాస్య రోజున ఈ పరిహారాలు చేసి చూడండి..



ప్రతి నెల కృష్ణ పక్ష చివరి రోజున అమావాస్య తిథి. తెలుగు నెలలో చివరి మాసం పాల్గుణ మాసం కొనసాగుతోంది. ఏడాదిలో చివరి రోజు చివరి అమావాస్య 29 మార్చి 2025న వచ్చింది. ఈ సంవత్సరం పాల్గుణ మాసం అమావాస్య చాలా ప్రత్యేకమైనది. ఎందుకంటే ఈ రోజున సంవత్సరంలో మొదటి సూర్యగ్రహణం కూడా ఏర్పనుంది. అయితే ఈ గ్రహణం భారతదేశంలో కనిపించదు. కనుక సూతక కాలం చెల్లదు. అమావాస్య తిథిని పూర్వీకులకు అంకితం చేయబడినదిగా భావిస్తారు. ఈ తిథికి అధిపతులు కూడా పూర్వీకులే. ఈ కారణంగా సూర్యగ్రహణం కారణంగా పాల్గుణ అమావాస్య రోజున చేసే ఎటువంటి మతపరమైన ఆచారాలను ఆపాల్సిన పని లేదు. అమావాస్య రోజున, పవిత్ర నదులలో స్నానం చేయడం, తర్పణం ఇవ్వడం, పిండ ప్రదానం చేయడం ముఖ్యమైనవిగా భావిస్తారు. దీని వలన పూర్వీకులు సంతోషిస్తారని, వారు తమ ఆశీర్వాదాలను ఇస్తారని నమ్ముతారు. జ్యోతిషశాస్త్రంలో పాల్గుణ అమావాస్య తిథి రోజున తీసుకోవలసిన కొన్ని ప్రత్యేక చర్యలు కూడా ప్రస్తావించబడ్డాయి. ఈ పరిహారాలను పాటించడం ద్వారా, పితృ దోషం నుంచి ఉపశమనం లభిస్తుంది. పూర్వీకుల ఆశీర్వాదాలను కూడా పొందవచ్చు. మీ పూర్వీకులను ఎలా సంతోషపెట్టాలి..? పాల్గుణ అమావాస్య రోజున ఉదయమే పవిత్ర నదిలో స్నానం చేసి.. మీ పూర్వీకులను తలచుకుంటూ ప్రార్థనలు చేయండి. అలాగే పూర్వీకుల పేరిట పేదలకు, ఆపన్నులకు ఆహారం అందించండి. మీ సామర్థ్యం మేరకు దక్షిణ ఇవ్వండి. ఇలా చేయడం వల్ల పూర్వీకులు సంతోషిస్తారు. జాతకంలోని పితృ దోషం కూడా తొలగిపోతుంది. కుటుంబంలో శాంతి, ఆనందం ఉంటుంది... ఈ అమావాస్య నాడు రావి చెట్టుకు నీరు, పాలు సమర్పించి, బియ్యం, పండ్లు, పువ్వులు, నల్ల నువ్వులు మొదలైనవి నైవేద్యంగా పెట్టండి. దీని తరువాత రావి చెట్టు కింద నెయ్యితో దీపం వెలిగించి, చేతులు జోడించి 11 ప్రదక్షిణలు చేయండి. గోమాతకు ఆహారాన్ని అందించి 11 రోజులు క్రమం తప్పకుండా ఇలా చేయండి. ఇలా చేయడం వలన పితృ దోషం నుంచి ఉపశమనం లభిస్తుంది. పూర్వీకుల ఆశీర్వాదంతో, కుటుంబంలో ఆనందం, శ్రేయస్సు నిలిచి ఉంటాయి. పూర్వీకుల ఆత్మలకు శాంతి కలుగుతుంది... పాల్గుణ అమావాస్య రోజున ఒక శుభ్రమైన పాత్ర తీసుకొని అందులో నీరు, నల్ల నువ్వులు, దర్భలను కలిపి పూర్వీకులను ధ్యానించండి. దీని తరువాత పూర్వీకుల పేరిట దానం చేయండి. ఇలా చేయడం పూర్వీకుల ఆత్మలకు శాంతిని ఇస్తుందని, పితృ దోషం నుంచి ఉపశమనం కలిగిస్తుందని నమ్ముతారు. ఉద్యోగం, వ్యాపారంలో పురోగతి సాధించడం కోసం... పాల్గుణ అమావాస్య రోజున కుటుంబ సభ్యులందరి నుంచి ఒక రూపాయి నాణెం తీసుకొని ఆ డబ్బులను ఆలయానికి విరాళంగా ఇవ్వండి. ప్రతి అమావాస్య రోజున ఇలా చేయయండి. ఇలా చేయడం వల్ల పూర్వీకులు సంతోషిస్తారని.. వృత్తి, వ్యాపారంలో పురోగతి ఉంటుందని నమ్ముతారు. ఏ విధంగా మీరు మీ పూర్వీకుల ఆశీర్వాదాలను పొందుతారంటే... పాల్గుణ అమావాస్య రోజున ఆవు పేడతో చేసిన పిడకల మీద కాల్చి.. దానిపై పాలతో చేసిన పాయసాన్ని తయారు చేసి పూర్వీకులను ధ్యానించి నైవేద్యంగా సమర్పించండి. పూజ చేసిన తర్వాత కాకికి, కుక్కకు ఆ ఆహారాన్ని అందించండి. ఆవుకి పచ్చి గడ్డిని తినిపించండి. ఈ పరిహారాలను చేయడం వలన పూర్వీకుల ఆశీర్వాదం లభిస్తుందని నమ్ముతారు. నోట్ : ఈ వార్తలలో ఇవ్వబడిన సమాచారం మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు.. పలువురు పండితుల సూచనలు, వారి తెలిపిన అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే.. వీటిలో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని పాఠకులు గమనించాలి.

# సిరిసిల్లలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి



సిరిసిల్ల పట్టణంలో పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. ఆదివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో సంజీవయ్యనగ ర్ కమాన్ వద్ద డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. నీరు నిలవకుండా వారంరోజుల్లో చర్యలు తీసుకోని సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సమ్మయ్యను ఆదేశించారు. పనులు చేపట్టేందుకు ముందు మురికి నీరు వెళ్లే విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. పద్మ నగర్‌లో ఈటీపీ ప్లాంట్‌ను పరిశీలించి నీరు నేరుగా కొత్త చెరువు వద్ద కు వెళ్లే విధంగా తీసుకోవాల్సిన వాటిపై సూచనలు చేశారు. చెరువు లు, మురికికాలువల వద్ద చెత్తాచెదారం, వ్యర్థ పదార్థాలు తొలగించాల ని మురికి కాలువల్లో పూడికలు తొలగించాలని అన్నారు. రోడ్ల వెంబడి చెత్త తొలగించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. సిరిసిల్లలో పందులు కనిపించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పందు ల పెంపకానికి ఐదెకరాల స్థలం ఇచ్చినా ఎందుకు బయట కనిపిస్తు న్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. శ్రీనగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యను స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చారు. కాలనీలో రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయాలని, ఇరువైపులా మొక్కలు నాటించాలని ఆదే శించారు. మురికినీరు చెత్త ఉండకుండా చర్యలు తీసుకోవడంతోపాటు ఖాళీ స్థలాలు గుర్తించి వాటికి పన్నులు వేయాలని ఆదేశించారు. వారి వెంట మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మ న్ నాగుల సత్యనారాయణ, సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**ఇల్లంతకుంట మార్చి 23 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు చేరుకొని తరగతి గదిలో కూర్చొని పరిసరాలు తిరుగుతూ అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని, ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. దాదాపు 16 సంవత్సరాల తరువాత అందరూ ఒకే చోట కలుసుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని, నాటి చదువు నేర్పిన గురువుల వల్లే నేడు వివిధ స్థాయిలో స్థిరడ్డామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భర్త కనపడుట లేదని పిర్యాదు



**జహీరాబాద్, మార్చి 23 (మన వార్తా):** ఇంటి నుండి వెళ్లిన భర్త తిరిగి రాలేదని, ఆచూకీ కనుక్కోవాలని ఓ మహిళ జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది. పట్టణ ఎస్ఐ యం కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం రాంనగర్ నివాసి అయిన హాసిల్బాండ్ మోసిన్ (38), ఆటో డ్రైవర్ ఈ నెల 17 న ఉదయం 10 గంటల సమయంలో టీస్ 15 7837 నంబరు గల ఆటో తీసుకుని అద్దెలో హైదారాబాద్ వెళ్ళాడు. హైదరాబాద్ కి అద్దెలో వెళ్లిన తన భర్త ఇంత వరకు ఇంటికి రాలేదని హసిల్బాండ్ మోసిన భార్య హసిల్బాండ్ సహారా పొలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది. పిర్యాదు తీసుకున్న ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# హుజురాబాద్ గాయత్రి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**హుజురాబాద్:మార్చి 23( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీకి అధ్యక్షుల, కార్యదర్శి పదవికి ఎన్నికలు ఆదివారం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, వాసవి కళ్యాణ మండపంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సంఘంలో మొత్తం 245 మంది సభ్యులకు గాను, 175 మంది సభ్యులు ఈ ఎన్నికలలో పాల్గొన్నారు. అధ్యక్ష పదవికి చెన్నూరు సురేష్ కుమార్ మరియు ఎలాబాక కృష్ణకుమార్ పోటీ పడగా చెన్నూరు సురేష్ కుమార్ కి 103, ఎలబాక కృష్ణకుమార్ కి 67, చెల్లుబడి కాకుండా 5 ఓట్లు నమోదు అయ్యాయి. కార్యదర్శి పదవికి అనురాగ్ రోహిత్ దామెర మరియు చిట్టెంపల్లి ఉపేందర్ రావు పోటీ పడగా అనురాగ్ రోహిత్ దామెరకి 117, చిట్టెంపెల్లి ఉపేందర్ కి 53 ఓట్లు రాగా 5 ఓట్లు చెల్లుబాటు కాకుండా పోయాయి. దీంతో అధ్యక్షులుగా చెన్నూరు సురేష్ కుమార్, కార్యదర్శులుగా అనురాగ రోహిత్ దామెరలు ఎన్నిక అయినట్లుగా ఎన్నికల అధికారులు తెలిపారు. అలాగే కోశాధికారిగా భాగవతుల శ్రీకాంత్ శర్మ, ఉపాధ్యక్ష పదవికి కొదుమగుళ్ల నందకిషోర్ చార్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి ఎర్రం శ్రీనివాస్, వెలగందుల సాగర్, నెల్లి లక్ష్మీపతి మరియు జయపాల్ రెడ్డిలు తెలిపారు. గెలుపొందిన వారికి ధ్రువీకరించి ఎన్నిక కాబడినట్లు వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మిగతా సభ్యులకు గాయత్రి బ్రాహ్మణ సంఘం నాయకులు, సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# కూతురు కనిపించడం లేదని తల్లి పిర్యాదు



**జహీరాబాద్, మార్చి 23 (మన వార్తా):** తన రెండవ కూతురు రాథోడ్ నిరుషా (24) కనిపించడం లేదని తల్లి రాథోడ్ కవిత భర్త విక్కి జహీరాబాద్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసింది. జహీరాబాద్ పట్టణం రాంనగర్ లో తాము నివాసం ఉండే ఇంటి నుండి ఈ నెల 18 వ తేది ఉదయం 10 గంటల 30 నిమిషముల సమయంలో బయటికి వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదులో పిర్యాదురాలు పేర్కొన్నది. కవిత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ యం కాశీనాథ్ తెలిపారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు...



**వేములవాడ మర్చి 23 (మన వార్త ప్రతి నిధి దెబ్బుట్టి ప్రవీణ్)**
కరీంనగర్ కార్పొరేషన్ 7వ డివిజన్ లోని సదాశివపల్లి లో ఆదివారం రోజున పోచ్చమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇంటికో బోనంతో డప్పు చప్పుళ్ల, శివసత్తుల పునకాలతో ఉరేగింపుగా బయలు దేరారు. గ్రామ శివారులోని అలయం వద్దకు చేరుకోని బోనాలు సమర్పించారు. గ్రామములో పండుగ వాతావరణ నెలకోంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# కళ్యాణం కమనీయం స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణం...



**-దివ్య సుందరంగా శ్రీవారి తిరువీధి ఉత్సవం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో ఆదివారం రోజు ప్రాతః కాలంలో ఆలయ అర్చకులు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థంను బంగారు బావి నుండి తీసుకు రావడం జరిగింది. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరిలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహా హవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి , సువర్ణభరిత వజ్రాభరణాలతో , సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి అష్టలక్ష్మి మండపంలో వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీవారిని కర్పూర మంగళహారతులను సమర్పించగా భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# కమ్యూనిస్టులుమరణించిన చిరకాలం ప్రజల హృదయాలలో జీవించి ఉంటారు



**-భగత్ సింగ్. రాజ గురు.సుఖదేవ్ మరణించి 94 ఏళ్లు గడిచిన నిత్య జీవులు..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 23 (మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల పరిధిలోగల 2ఇంక్లైన్ గ్రామపంచాయతీలో ఘనంగా లోషహీద్ భగత్ సింగ్ ,సుఖదేవ్ ,రాజ్ గురు ల వర్ధంతి అమర జీవులు కామ్రేడ్స్ షహీద్ భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ల 94 వ వర్ధంతి సందర్భంగా 2ఇంక్లైన్ సిపిఐ శాఖా కార్యదర్శి కామ్రేడ్ మహమ్మద్ అంకుష్ ఆధ్వర్యం లో అమరజీవి కామ్రేడ్ ఆడేపు లక్ష్మీ నారాయణ స్మారక భగత్ సింగ్ స్థూపం వద్ద ఘనంగా 94వవర్ధంతి కార్యక్రమం నిర్వహించటం జరిగింది. కార్యక్రమం లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు అభ్యుదయ కవి. తూముల శ్రీనివాస్ పాల్గొని భగత్ సింగ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురులు నూనుగు మీసాల ప్రాయం లో దేశం కోసం, సంపూర్ణ స్వాతంత్ర స్వరాజ్యం స్థాపన కోసం చిరునవ్వుతో ఉరి కొయ్యలను ముద్దాడిన సందరభాన్ని గుర్తు చేశారు. నేడు భారత యువతను తప్పుదోవ పట్టించడానికి చరిత్రను మార్చి చిత్రాలను మతతత్వ ప్రభుత్వాలే వెనుకుండి నడిపిస్తున్నారని ఆయన అన్నారు. భగత్ సింగ్ తన ప్రాణాలను అర్పించి తెచ్చిన చైతన్యం నీరు కార్చే ప్రయత్నాలు నేటి మతతత్వ పార్టీలు చేస్తున్నాయి అని, తమ రాజ్యాలను కాపాడుకోవడం కోసం యుద్ధాలు చేసిన రాజుల కన్నా దేశాన్ని, దేశ ప్రజల స్వతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ నూటికి నూరు శాతం గొప్ప వాడని,ఆయన త్యాగం భారత సమాజం మరువలేనిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగులోత్ నగేష్,ఉప సర్పంచ్ సింగిరాల రమేష్, సీనియర్ నాయకులు ఆదినారాయణ రావు, గడ్డం మురళీ, సామల విజయ్, మల్లేష్,యువ నాయకులు తూముల శివ, జంపన్న,శ్రీను, మహేష్, యాకూబ్ పాషా, మహిళా నాయకురాలు కలమ్మా తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ కు సన్మానం..



**జమ్మికుంట, మార్చి 23( మన వార్త ప్రతినిధి):**
గౌడ హక్కుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ గౌడ కులస్తుల అభ్యున్నతికి పాటుపడుతున్న గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ సేవలు ప్రశంసనీయమని జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన గండి రంజిత్ కుమార్ గౌడ్ ను జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, సహకార సంఘం అధ్యక్షులు పొన్నగంటి సంపత్ లు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే ఉపాధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టి గౌడ కులస్తులకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ సహాయ సహకారాలు అందించడమే కాకుండా గౌడ కులస్తుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న రంజిత్ సేవలు అభినందనీయమని వారు కొనియాడారు. రానున్న రోజుల్లో మరిన్ని అద్భుతమైన పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గండి రంజిత్ కుమార్ గౌడ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# బీఎస్పీ పార్టీ జోనల్ కోఆర్డినేటర్ గా మారపెల్లి మొగిలయ్య..



**జమ్మికుంట ,మార్చి 23 ( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంటకు చెందిన మారపల్లి మొగిలయ్య కు బహుజన సమాజ్ పార్టీ జోనల్ కోఆర్డినేటర్ గా బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు పదవి బాధ్యతలు అప్పగించినట్లు మొగిలయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు,మంద ప్రభాకర్, ఇందుకు సహకరించిన సెంట్రల్ కోఆర్డినేటర్ అడ్వకేట్ నిశాని రామచంద్రానికి మారపల్లి మొగిలయ్య కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఉపాధ్యాయునిగా పదవి విరమణ పొంది, ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థిగా పోటీ చేసిన నాపై నమ్మకం తో కీలక బాధ్యతలు అప్పగించినందుకు చాలా సంతోషంగా ఉందని, ఎల్లప్పుడూ పార్టీకి వెన్నంటి ఉంటానని, నా వంతు సహాయంగా పార్టీని ముందుండి నడిపిస్తానని మారపల్లి మొగిలయ్య తెలిపారు.

# టిప్పర్ ఢీకొని వ్యక్తికి గాయాలు



**జమ్మికుంట, మార్చి 23( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపల్ పరిధి ఆబాధి జమ్మికుంట బస్టాండ్ వద్ద ద్విచక్ర వాహనాన్ని (టీవీఎస్ ఎక్సెల్ )ను టిప్పర్ డికొనగా చెల్పూర్ కు చెందిన పద్మయ్య కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స కోసం జమ్మికుంట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ఉగాది పండగ సందర్భంగా ఆలయంలో పంచాంగ శ్రవణం..



**–కార్యనిర్వహణ అధికారి సుధాకర్...**
**జమ్మికుంట, మార్చి 23( మన వార్త ప్రతినిధి):**
శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం. ఉగాది పండగ పర్వదినమును పురస్కరించుకొని. శ్రీ స్వామి వారి ప్రధాన దేవాలయంలో ఉదయం 6 నుండి సాయంత్రం వరకు స్వామివార్లకు ప్రత్యేక అభిషేకములు అర్చనలు వాహన పూజలు నిర్వహించబడును. సాయంత్రం ఐదు గంటలకు గ్రామ దేవాలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమము నిర్వహించబడును ఇట్టి పంచాంగ శ్రవణ కార్యక్రమములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాబోయే రోజులలో జరిగే వివిధ విషయములను తెలుసుకొని శ్రీ స్వామి వార్ల తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివార్ల కృపకు పాత్రులు కాగలరని ఆలయ కార్య నిర్వహణ అధికారి సుధాకర్ తెలిపారు. అంతేకాకుండా. ఏప్రిల్ 06. ఆదివారం రోజున జరిగే శ్రీరామనవమి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవమును పురస్కరించుకొని కళ్యాణ దాతలుగా కూర్చుండే భక్తులురూ. 3016 లు. చెల్లించి రసీదు పొందగలరు. కళ్యాణదాతలకు శ్రీ స్వామి వారి శేష వస్త్రములు. ఫోటో లడ్డు ప్రసాదములు అందజేయబడును. కావున ఇట్టి విషయమును భక్తులు గమనించి. ఈ క్రింద తెలిపిన సెల్ నెంబర్స్ ను.సంప్రదించగలరు. 9393398859. 9849053111. 9849031431. 9701778717. కే సుధాకర్ కార్య నిర్వహణ అధికారి కోరారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్




**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**
పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఆదివారం రోజు సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత , మత సామరస్యానికి ప్రతీక అని స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆలేరు పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా విప్ బీర్ల ఆయిలయ్య పాల్గొన్నారు. సామూహిక (నమాజ్) ప్రార్థన అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఆల్పా హారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని , మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. నెలవంక చూసినప్పటినుంచి ప్రారంభమయ్యే ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠోరమైన ఉ పవాస దీక్షలు చేపట్టి , అల్లా కృపకు పాత్రులవుతారన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపట్టడం గొప్ప విషయమన్నారు. రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి , ఆర్డిఓ ఎం కృష్ణారెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీతంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజభద్రయ్య




**హసన్ పర్తి మర్చి 23(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంకు ఆయన జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని వారి నివాసంలో టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ప్రీతంను రాజభద్రయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య బర్త్ డే కేక్ కట్ చేసి, ప్రీతంకు పూల బోకే అందించి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవేందర్, బొడ్డు ప్రసాద్, కొండల్ రెడ్డి, అల్లం విజయ్, బొక్క శివ కుమార్, రాజ్ కుమార్, పత్తి కుమార్, అర్షం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

**జమ్మికుంట, మార్చి 23( మన వార్త ప్రతినిధి):**
అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం పోలిస్ సిబ్బందితో కలిసి పట్టణంలో పెట్రోలింగ్ చేస్తుండగా జమ్మికుంట ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని విచారించగా ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్లను స్టేషన్ కు తరలించి తనుగుల గ్రామానికీ చెందిన జూపాక ప్రశాంత్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సిఐ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సల్మాన్ ఖాన్ యాక్షన్ థ్రిల్లర్..



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, పుష్ప బ్యూటీ రష్మిక మందన్నా జంటగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ సికందర్. ఈ మూవీకి కోలీవుడ్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్, సల్మాన్ ఫిల్మ్ ఖాన్ ఫిల్మ్స్ ప్రొడక్షన్ బ్యానర్లపై సాజిద్ నదియావాలా నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఉగాది కానుకగా థియేటర్లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలోనే మేకర్స్ సికందర్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్ చూస్తుంటే ఫుల్ యాక్షన్ మూవీగానే తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ట్రైలర్‌లో సల్మాన్ ఖాన్ ఫైట్స్, డైలాగ్స్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఈ యాక్షన్ మూవీలో సత్యరాజ్ కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా మార్చి 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. కాగా ఈ చిత్రానికి ప్రీతమ్ సంగీతమందించారు.

# రాబిన్‌హుడ్ మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు




నితిన్, శ్రీలీల జంటగా నటించిన తాజా యాక్షన్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్ రాబిన్‌హుడ్. 'భీష్మ' వంటి హిట్ ఫిల్మ్ తర్వాత హీరో నితిన్– దర్శకుడు వెంకీ కుడుముల కాంబినేషన్‌లో వస్తోన్న ఈ మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదల తేదీని ప్రకటించిన మేకర్స్ ప్రమోషన్స్‌తో దూసుకెళ్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, సాంగ్స్‌కు ఆడియన్స్ నుంచి అద్భుతమైన మంచి రెస్పాన్స్ వస్తోంది. తాజాగా రాబిన్‌హుడ్ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డేవిడ్ వార్నర్ చేతుల మీదుగా ట్రైలర్ విడుదల చేశారు. ట్రైలర్ చూస్తే నితిన్ పంచ్ డైలాగ్స్, యాక్షన్ సీన్స్ ఈ మూవీపై మరిన్ని అంచనాలు పెంచేస్తున్నాయి. వెన్నెల కిశోర్, నితిన్ మధ్య వచ్చే సన్నివేశాలతో థియేటర్లలో నవ్వులు పూయించడం ఖాయంగా కనిపిస్తోంది. ట్రైలర్ చివర్లో ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఎంట్రీ ఓ రేంజ్‌లో అదిరిపోయింది. కాగా.. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించారు. ఈ సినిమాను మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ చిత్రానికి సంగీతం జీవీ ప్రకాశ్‌కుమార్ అందించారు.